# కథావేదిక

మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం



# ఎవరు మారాలి?

-యం.వెంకటేశ్వరరావు

కాలింగ్‌బెల్ శబ్దం వినేసరికి తలుపు తీసిన జానకమ్మ ఆఫీసు నుండి ఆలస్యంగా ఇంటికొచ్చిన కొడుకు, కోడల్ని చూసి “ఏంటిరా కృష్ణా! ఇవ్వాళ ఇంత లేటయింది?” అంది.

“ఏం చెప్పమంటావమ్మా? ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుపోయాం” అంటూ లోపలికొచ్చి బ్యాగ్ టేబుల్ మీదుంచి బూట్లు విప్పుతుంటే వెనకాలే వచ్చిన వసంత చేతిలో వున్న పార్శిళ్లు, హ్యాండ్ బ్యాగు టీపాయ్ మీద పడేసి లోపలకు వెళ్లింది.

తల్లి తెచ్చిచ్చిన చల్లని మంచినీళ్లు తాగుతూ టీవీ చూస్తున్న తండ్రి పక్కకొచ్చి నిలుచుని-

"పగలంతా బోరు కొట్టిందా నాన్నా?" అన్నాడు.

"బోరేముందిలే. టీవీ ఉందిగా" అన్నాడు రాఘవయ్య చూస్తున్న సీరియల్ మీద నుండి దృష్టి మరల్చకుండా.

"వసూ! కాఫీ పట్రా" భార్యని పిలిచాడు.

కొడుక్కి కాఫీ, భర్తకి టీ తెచ్చిస్తున్న తల్లితో "నువ్వెందుకమ్మా! వసంత తెస్తుందిగా" అన్నాడు.

"ఇప్పుడే కదరా వసంత కూడా వచ్చింది. కాస్త విశ్రాంతి తీసుకోనీయి" అంది.

అంతలో వసంత మొహం కడుక్కుని హాల్లోకి రావడం చూసి "వసంతా! నీకూ కాఫీ కలిపాను. తెచ్చుకో" అంది.

కాఫీ తెచ్చుకుని అత్తగారి పక్కన కూర్చుంది.



## ఏది నిజం!

ఇలియానా ఆత్మహత్యా ప్రయత్నం చేసిందంటూ వార్తలు వచ్చాయి. ఇవన్నీ మీడియా సృష్టే అని ఇలియానా కొట్టిపారేసింది. అయితే నిప్పు లేనిదే పొగ రాదన్న సంగతి తెలిసిందే. ఇలియానా కాస్త నిస్పృహలో (ఎందుకో?) వున్నందుకే ఆమెను తీసుకుని విదేశాలకు ఆమె తల్లి వెళ్లిందనేది మరో కథనం. ఇంట్లో జరిగిన ఏవో గొడవల్ని బయటకు చెప్పినందుకు తమ పనిమనిషి ఒకర్ని పన్లోంచి కూడా తీసేసారట ఇలియానా కుటుంబసభ్యులు.




కాఫీ తాగాక టీపాయ్‌మీదున్న పార్శిళ్ళు తీసి భర్తకిచ్చింది.

"నాన్నా! ఈ బట్టలు మీకు" అని పంచలు, చొక్కాలు తండ్రి చేతికిచ్చాడు కృష్ణమోహన్.

"ఎందుకురా ఇంత ఖరీదువి. రోజూ కట్టుకునేట్లు మామూలువి తక్కువలో తేలేకపోయావా?"

"ఏముందిలే నాన్నా. వచ్చేది వేసవి కదా. మెత్తగా, హాయిగా వుంటాయి."

"అత్తయ్యా! మీరీ ముదురాకుపచ్చ చీర కట్టుకుని చాలారోజులైంది. ఇదేమో ఆఫ్‌వైట్ జరీ అంచు చీర. మీకు బాగుంటాయని తెచ్చాను" అంటూ వసంత అత్తగారికి చూపించింది.

"వచ్చిన ప్రతిసారీ బట్టలెందుకర్రా" అంది జానకమ్మ కాఫీ గ్లాసులు తీసుకువెళ్తూ.

"రాజేష్‌కి, సౌమ్యకి తేలేదా?" అన్నాడు రాఘవయ్య.

"వాళ్లకి మేం తెచ్చేవి, కుట్టించేవి నచ్చవు. ఒకసారి మేము ఇలాగే తెచ్చి తిరిగి వాపస్ చేయాల్సి వచ్చింది. అందుకే వాళ్లకు కావాల్సినవి వాళ్లే వెళ్లి తెచ్చుకుంటారు" అన్నాడు కృష్ణమోహన్ పేపర్ తిరగేస్తూ.

"వాడు వేసుకుని తిరిగే డ్రెస్‌లు చూస్తూనే వున్నాంగా. గోనెపట్టాకి ఇంతింత పొడవున వేలాడే తాళ్లు, ప్యాంట్లకి మాసిక వేసినట్లు చుట్టూ జేబులు, పొట్టి చొక్కాలు, కండలు కనిపించే బనీన్లు, ఇహ నీ కూతురు సరే సరి. వంటికి అతుక్కుపోయినట్లు ప్యాంట్లు, బనీన్లు. ఎటు పోతున్నారో అర్థం లేకుండా" అసహనాన్నంతా మొహంలోకి తెచ్చుకుని అంటున్నాడు తండ్రి.

"గోనెపట్టాలో... ఏమో వాళ్లిష్టం. కాలంతో పరుగెత్తే వాళ్లని మనం కళ్లాలేసి ఆపితే ఆగుతారా నాన్నా"

"ఈ విషయమేరా నీలో నాకు నచ్చనిది. తండ్రిగా వాళ్లని సరిదిద్దాల్సిందిపోయి సర్దుకుపోవాలనుకుంటున్నావు కాబట్టే వాళ్లు నీ మాట ఖాతరు చేయడంలేదు. ఇరవై నాలుగుగంటలూ చేతిలో సెల్‌ఫోన్లు, అర్థంలేని కబుర్లు. ఎవరితో మాట్లాడుతున్నారో, ఏం చేస్తున్నారో అర్థం కావడంలేదు. అసలు వాళ్లెలా చదువుతున్నారో అదైనా కనుక్కుంటున్నావా? అదీ వాళ్ల ఇష్టానికే వదిలేసి ఊరుకుంటున్నావా?" అంటూ మాటలతో పొడుస్తున్న తండ్రికి ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో అర్థంకాక అక్కడ్నుంచి లేచి లోపలకు వెళ్లాడు కృష్ణమోహన్.

సంభాషణ శృతి మించకముందే తేరుకున్న జానకమ్మ భర్త దగ్గరకొచ్చి "మీరు ఊరుకోండి. కాలేజీలో చదువుకునే అందరి పిల్లల్లానే వాళ్లూనూ. మీరు భూతద్దం నుంచి చూస్తే ప్రతీదీ విచిత్రంగానే కన్పిస్తుంది. మీకు చెప్తేనేమో కోపమొస్తుంది. లేచి రండిలా. రైతు బజారుకెళ్లి కూరలు తెద్దాం"

అక్కడే వున్న కోడలు ముందు భార్యనేమీ అనలేక బయల్దేరాడు రాఘవయ్య.

***

రాఘవయ్య, జానకమ్మ రైతు బజారు నుంచి తిరిగొచ్చేసరికి సౌమ్య టీవీ చూస్తోంది.

వాళ్లిద్దర్నీ చూసి "ఎక్కడికెళ్లారు నాన్నమ్మా?"

"కూరలకెళ్లాం. రాజేష్ రాలేదా?"

"లోపలున్నాడు" అని చెప్పి మళ్లీ హిందీ సీరియల్‌లోకి తల తిప్పింది. కృష్ణమోహన్ ఫోన్‌లో మాట్లాడుతున్నాడు.

రాజేష్ లోపలినుంచి వచ్చాడు.

"డాడీ! డబ్బులివ్వండి" అన్నాడు.

ఫోనులో మాట్లాడుతూనే లోపలకు వెళ్లి ఐదు నిముషాల తరువాత వచ్చి-

"ఇదిగో ఐదువేలు. ఇద్దరూ జాగ్రత్తగా వెళ్లి మీక్కావాల్సిన బట్టలు తెచ్చుకోండి" అని ఇచ్చాడు.

"థాంక్స్ డాడీ" అని ఇద్దరు బయల్దేరారు.

"చీకటి పడిందిగా. రేపు పగలు పంపొచ్చుగా" అన్నాడు రాఘవయ్య.

"పగలంతా కాలేజీలకు వెళ్లొస్తారుగా నాన్న. అయినా రాగానే ఏం వెళ్తారు చెప్పు. అదీగాక ఇక్కడ ఉదయం షాపులు తెరిచేసరికి పదకొండు అవుతుంది."

"అద్సరే ఐదువేలకి ఎన్ని జతలొస్తాయి?"

"ఎన్నోనా? చెరో జత"

ఆయన నోరెళ్లబెట్టి కొడుకువైపు చూసాడు.

"వీళ్లని నువ్వు గారం చేస్తున్నావు. ఒక్క జత బట్టలకి రెండువేల ఐదు వందలా?"

తండ్రి మాట పూర్తవకముందే అక్కడ్నించి లోపలకు వెళ్లాడు కృష్ణమోహన్.

కొడుకు తన మాటకి బదులివ్వకుండా లోపలకు వెళ్లినందుకు రాఘవయ్యకు కోపం వచ్చినా ఏమీ అనలేక చూపు మరల్చాడు అసహనంగా.

★★★

కృష్ణమోహన్ రైల్వేలో అక్కౌంట్స్ డిపార్ట్‌మెంట్‌లో ఆఫీస్ సూపరింటెండెంట్.

భార్య వసంత ఎల్ఐసిలో పని చేస్తోంది. కొడుకు రాజేష్ ఇంజనీరింగ్ రెండో సంవత్సరం, కూతురు సౌమ్య ఇంటర్ రెండవ సంవత్సరం.

రాఘవయ్య రిటైర్డ్ స్కూల్ టీచర్. రిటైరయ్యాక కొడుకు దగ్గర కొన్నాళ్లుండి ఇమడలేక పుట్టి పెరిగిన పల్లెటూరిలో ఉన్న పాతకాలపు ఇంటినే బాగు చేయించుకుని వెళ్లిపోయాడు.

తను చెప్పినట్లుగానే అందరూ వినాలనుకునే మనస్తత్వం. దానికితోడు ముక్కోపం. కట్టుకున్నందుకు జానకమ్మ, కొడుకై పుట్టినందుకు కృష్ణమోహన్ ఆయన్ని అర్థం చేసుకున్నా ఎదుటివాళ్లతో తనకి నచ్చని విషయాలు కనిపిస్తే చాలు మొహమాటం లేకుండా బాధపడేట్లు మాట్లాడడం రాఘవయ్యకు అలవాటు.

భార్య ఎంత మొత్తుకున్నా వ్యర్థమే. కాలం పోకడ బొత్తిగా అన్వయించుకోలేని నైజం.

పండుగలు, పబ్బాలు తల్లిదండ్రులతో కలిసి చేసుకోవాలనుకునే కృష్ణమోహన్ ఒక్కోసారి కుటుంబంతో తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లి గడిపినా మరోసారి వాళ్లను తన దగ్గరకి రప్పించుకున్నా ప్రతిసారీ పిల్లల కదలికల్నీ, వాళ్ల బట్టల గురించి, వాళ్ల మాటల గురించి ఏదో ఒకటి అనడం, వాళ్లేదైనా తిరిగి అనగానే రభస చేయడం మామూలైపోయింది.

★★★

మర్నాడు కాలేజీ నుండి మధ్యాహ్నామే ఇంటికొచ్చాడు రాజేష్. హాల్లో టీపాయ్‌మీద కాళ్లు జాపుకుని క్రికెట్ మ్యాచ్ చూస్తుంటే గదిలో నుండి బయటకొచ్చాడు రాఘవయ్య.

"ఏమిట్రా ఆ కూర్చోడం? సరిగ్గా కూర్చోలేవూ" అని టీవీ ఛానెల్ మార్చి భక్తి ఛానెల్ పెట్టాడు.

విసుగ్గా ఆయనవైపు చూసి సరిగ్గా కూర్చుని "తాతయ్యా! ఇండియా ఆస్ట్రేలియా ఫైనల్ మ్యాచ్. ప్లీజ్ నువ్వు తర్వాత చూద్దువుగానీ" అన్నాడు రిమోట్ రాఘవయ్య చేతిలో నుంచి తీసుకుంటూ.

ఏమనుకున్నాడో ఏమో మౌనంగా వెళ్లబోతున్నవాడల్లా వెనక్కి తిరిగి వచ్చాడు.

"రాత్రి బట్టలు తెచ్చుకున్నారుట్రా మీరిద్దరూ" అన్నాడు.

"ఆ... ఆ టేబుల్ మీద ఉన్నాయి చూడు" అని గోళ్లు కొరుకుతూ మ్యాచ్ చూస్తున్నాడు రాజేష్.

రాఘవయ్య బట్టల్ని కవర్‌లోంచి తీసి మోకాళ్లమీద ఫేడయిన ప్యాంటు, షర్టుమీద ప్రింటై వున్న పెద్ద పెద్ద అక్షరాల్ని ఎగాదిగా చూసాడు.

"ఏమిట్రా ఈ బట్టలు వెలిసిపోయి, అడుక్కుతినే వాళ్లేసుకున్నట్లు. పైగా వీటికి ఇరవై రెండువందలు తగలేసావా?" అన్నాడు పెద్దగా.

## మీసాలతో బళ్లు లాగేవాడు

బాలసోర్‌కు చెందిన 34ఏళ్ళ శిబప్రసాద్ మల్లిక్ కూరలమ్ముకుని జీవించేవాడు. అయితే, అతనికి పెద్దగా మీసాలు పెంచుకునే సరదా ఉంది. చివరికది ఆ మీసాలతో బళ్లనిలాగే హాబీగా మారింది. మొదట్లో సైకిల్ని మీసాలకి కట్టి లాగాడట. నాల్గు రోజుల తర్వాత మోటారు బైకుని లాగాడట. వారం తిరక్కుండా రెండు బైకుల్ని లాగగలిగాడట. అయినా, అతనికి ఎలాంటి నొప్పి కలగలేదట. ఇప్పుడు కూరల వ్యాపారం మానేసి ఈ ఫీట్సు చేస్తూ అతను జీవనం సాగిస్తున్నాడు. ఏనాటికయినా గిన్నీస్ బుక్‌లోకి ఎక్కుతానంటున్నాడు.


## సింపుల్ డైవోర్స్

స్విడ్జర్లాండులో ఇంక కలసివుండలేని దంపతులు చాలామంది కోర్టులకి వెళ్లి డైవోర్సులు తీసుకోవటానికి కాలయాపన జరుగుతోందని చర్చిల్లో ప్రీస్టు సమక్షంలో పెళ్లినాటి ప్రమాణాలు ఎలా వల్లెవేసారో విడిపోతున్నామని కూడా సింపుల్‌గా ప్రతిజ్ఞలు చేసి క్షణాల్లో విడిపోతున్నారుట!

## కాలుష్య ప్రభావం

వాతావరణ కాలుష్యంవల్ల ప్రతి గంటకీ సృష్టిలోని మూడు ప్రాణులు అంతరించిపోయి చరిత్రలో కలిసిపోతున్నాయిట!

-తటవర్తి



మ్యాచ్‌లో నిమగ్నమైన రాజేష్ ఆయన మాటలు విన్పించుకోకపోయే సరికి తక్కున టీవీ స్విచ్చాఫ్ చేసాడు రాఘవయ్య.

అంతే! రాజేష్ కోపంగా లేచి నుంచుని "ఏంటి తాతయ్యా నీ గోల" అని మళ్లీ టీవీ పెట్టుకుని చూస్తున్నాడు.

రాఘవయ్యకి బిపి పెరిగి "అడుగుతోంది నిన్నేరా? ఇవి అసలు బట్ట లేనా? నాలుగురోజులపాటు మన్నికగా ఉండే బట్టలు తెచ్చుకోక ఈ తోళ్లు తెచ్చుకున్నావా?" అని వ్యంగ్యంగా అన్నాడు.

రెచ్చిపోయిన రాజేష్ "అసలు మా విషయాల్లో ఎందుకు కల్పించుకుం టావు ప్రతిసారీ? నువ్వొచ్చిన ప్రతిసారీ ఏదో ఒకటి అంటూనే వుంటావు. నీకు ఇష్టముంటే చూడు లేకపోతే కళ్లు మూసుకో" అన్నాడు విసురుగా.

"కళ్లు మూసుకోమంటావు, నోరు మూసుకోమంటావు. పిదపకాలం, పిదప బుద్ధులూనూ" అని అరుస్తున్న భర్త గొంతు విని భయపడి లోపలి నుంచి వేగంగా వచ్చింది జానకమ్మ.

సరిగ్గా అప్పుడే ఆఫీసు నుండి ఇంటికొచ్చిన వసంత విషయం విని టీవీ చూస్తున్న కొడుకుతో -

"ఏమిట్రా ఈ గొడవ? నీకెన్నిసార్లు చెప్పాను ఆయనకి ఎదురు చెప్పవ ద్దని. బుద్ధి లేకపోతే సరి" అంది విసుగ్గా.

కోడలు మాటలు విని ఇంకా రెచ్చిపోయాడు రాఘవయ్య.

"ఆహా... కొడుక్కి ఏం బుద్ధులు నేర్పుతున్నావమ్మా. వాడికెందుకు బుద్ధి లేకుండా పోవడం? నాకు బుద్ధి తక్కువై వచ్చాను. పిల్లలకి మంచీ చెడూ నేర్పాల్సిన మీరే వాళ్ళు వేసే వెధవ వేషాలకి వంత పాడుతుంటే వాడు తారతమ్యాలు లేకుండా పెద్ద మాటలు వింటూ పడుండాల్సిన ఖర్మ నాకు లేదు. మేమిద్దరం సాయంత్రం వెళ్లిపోతాం. ఎక్కడి వాళ్లు అక్కడుంటేనే మంచిది."

"ఇప్పుడు ఏం జరిగిందని మీరెళ్లిపోతానంటున్నారు మామయ్యా? అందరు పిల్లలతోపాటూ వీళ్లూనూ. దానికి మీరెందుకింత రాద్ధాంతం చేస్తు న్నారో అర్థం కావడంలేదు" అని అక్కడ్నుంచి వేగంగా వెళ్లిపోయింది వసంత.

ఇంటికొచ్చిన కృష్ణమోహన్ తల్లిద్వారా జరిగింది విని చిన్నపిల్లాడిలా అలిగి వెళ్లిపోతానంటూ పెట్టె సర్దుకుంటున్న తండ్రి దగ్గరకు వెళ్లాడు.

"ఎందుకు నాన్నా! అనవసరపు రభస. ఏదో చిన్న వయస్సు. తెలిసీ తెలియక ఏదో అన్నాడని వెళ్లిపోతాననడం బాగుందా? రేపు పండుగ నాన్నా" అన్నాడు.

"నాకు రభసలు, రాద్ధాంతాలు బోధపడవు. ఇంటి యజమానివి నీకే పట్టనప్పుడు నేనెందుకు పట్టుకోవడం, బొడ్డూడని వాళ్లచేత అవాకులు చవాకులు పడడం. నావల్లకాదు. మేం వెళ్లిపోతున్నాం. ఈ ముక్క నీకు చెప్పి పోదామనే ఇప్పటిదాకా ఉన్నాం" అని పెట్టె తీసుకుని బయల్దేరబో తున్న భర్తకి ఎదురు చెప్పలేని జానకమ్మ కొడుకు మొహం చూసి కన్నీళ్లొత్తుకుంది.

కృష్ణమోహన్ వేగంగా లోపలకు వెళ్లి రాజేష్‌ని లాక్కొచ్చి సారీ చెప్పించి తనూ, వసంత బ్రతిమాలగా బ్రతిమాలగా తప్పదన్నట్లు లోపలికొచ్చాడు రాఘవయ్య.

★★★

ఆ రోజు రాత్రి-

"రాజేష్ మా నాన్నతో దురుసుగా మాట్లాడుండాల్సింది కాదేమో" అన్నాడు భార్యతో కృష్ణమోహన్.

"అరవై ఏళ్లు దాటిన ముసలాయనకే అంత పంతం, పట్టుదల వుంటే ఇరవై ఏళ్ళవాడు వీడికెందుకుండదండీ. వీడూ ఆయన మనవడేగా?"

"మనం పిల్లలకి ఎక్కువ ఫ్రీడం ఇచ్చి గారాబం చేస్తున్నామేమో వసంతా!"

"అలా ఎందుకనుకుంటారు? కాలంతోపాటు మన పిల్లలు. అసలు ఆయనకి ఎందుకు అర్థం కాదో. మధ్యలో అటు అరవైళ్లు దాటిన వాళ్లకీ, ఇటు ఇరవై ఏళ్లు దాటని వాళ్లకీ సమాధానం చెప్పలేక మనం ఎలా నలిగిపో తున్నామో చూడండి. పై తరపు వాళ్లూ మనల్ని గురించి ఆలోచించరు. ఇవ్వాల్టి జనరేషన్ పిల్లలకి తల్లిదండ్రుల గురించి ఆలోచించే అవసరమే లేదు. పండుగకి బట్టలు తెస్తే వయసుడిగిన తల్లిదండ్రులుగానీ వయసుకొ స్తున్న కన్నబిడ్డలుగానీ మీరెందుకు తెచ్చుకోలేదని ఒక్క మాట అడిగారా? ఆ తరం వాళ్లకి సమయానికి వాళ్ల పన్లు వాళ్లకి జరిగిపోతే చాలు. ఈ తరం

## తండ్రి కార్డు కొట్టేసిన ఘనుడు

టెక్సాస్‌లో 13 ఏళ్ల రాల్ఫ్ హార్డీ తన బిజినెస్ తండ్రి క్రెడిట్ కార్డుని కొట్టేసి 30,000 డాలర్లుదాకా కాజేసాడట. ఆ డబ్బుని అమ్మాయిలమీద, గేమ్సులో పందేలు కాయటానికి ఖర్చు చేసాడట! పట్టుబడిన తర్వాత వాడిని కమ్యూనిటీ సర్వీసుకి పంపించారన్నది వేరే సంగతి!

## వెయ్యేళ్ళ శిక్ష

ఈజిప్టులో 480 మందిని కొన్నేళ్లపాటు మోసం చేసి 5.2 కోట్ల డాలర్ల విలువైన డబ్బుని స్వాహా చేసినందుకు 42 ఏళ్ల అబ్దుల్లా కామెక్ మహమ్మదుకు కోర్టువారు 1,000 ఏళ్ల కారాగార శిక్ష విధించారుట!


## కుంగుఫూ

కుంగుఫూ అనేది చైనావారి మార్షియల్ ఆర్ట్ అని మనకందరికీ తెలుసు. కాని, చైనీస్ బాషలో 'కుంగ్‌ఫూ' అంటే 'కాలక్షేపం' అని అర్థమట!

## రంగు మారే చేప

చాలాకాలం 'గోల్డ్‌ఫిష్'ను చీకటిలో ఉంచితే కొన్నాళ్లకది 'వైట్ ఫిష్' క్రింద మారిపోతుందిట.

-తటవర్తి



వాళ్లకి వాళ్ల అవసరాలు గమనించి వాళ్లననుసరించుకుపోయే అమ్మానాన్న లుంటే చాలు. అవసరాలకి అన్నీ అమరుతుంటే వీళ్లకి మిగతా వాళ్ల సంగతి అనవసరం. 'ఎవరికోసం చేస్తార్లే? కనీ పెంచి పెద్దవాళ్లని చెయ్యాలా?' అనుకుంటూ వయసుడిగిన పిల్లలపై దాష్టీకం ప్రదర్శించే మన తల్లిదండ్రులు, మీరెప్పుడో కష్టపడ్డారని మమ్మల్నీ కష్టపడమంటారా? అని ప్రశ్నించే పిల్లలు...మనల్ని ఫుట్‌బాల్ ఆడుకుంటున్నారు. ఎప్పటికప్పుడు మనమే ఆ తరం వయసుకి ఎదిగి వాళ్లని సంతృప్తి పరుస్తూ ఇటు మన పిల్లల వయసుకి దిగి సర్దుకుపోతూ జనరేషన్ గ్యాప్ అని సమర్థించుకుంటున్నాం. అసలు మనం వీళ్లని పట్టించుకోకపోతే? ఒక్కసారి ఆలోచించండి. మనల్ని కన్నవాళ్లని అనుసరించనూలేం, మనం కన్నవాళ్లని ఆదేశించనూలేం. కాబట్టి దీని గురించి అనవసరంగా ఎక్కువగా ఆలోచించకండి. నా మాట విని హాయిగా నిద్రపొండి. సమస్యలన్నీ వాటంతట అవే సర్దుకుంటాయి" అంది.

★★★

మర్నాడు ఉగాది పండుగ.

పగలంతా బలవంతంగా గడిపి ఆ రోజు సాయంత్రమే ప్రయాణమయ్యాడు రాఘవయ్య. కొడుకూ కోడలు వాళ్లని ఉండమని బ్రతిమాలనూ లేదు, బలవంతం చేయనూలేదు.

రాఘవయ్యను, జానకమ్మని రైలెక్కించి "నాన్నా! మీకు నేను చెప్పేటంతటివాడ్ని కాదు. సర్దుకుపోవడం గురించి మీకు నేను చెప్పనక్కర్లేదు. ఆలోచించండి" అన్నాడు.

★★★

ఓ వారం తరువాత కాలేజీ నుంచి ఇంటికొచ్చిన రాజేష్ పుస్తకాలు విసిరి పారేస్తుంటే-

"ఏమిట్రా! ఏమైనా జరిగిందా?" అడిగాడు పేపరు చూస్తున్న కృష్ణమోహన్.

"కాలేజీలో డ్రెస్ కోడ్ పెడ్తున్నారు డాడీ. వచ్చేవారం నుండి జీన్స్, షర్టులు వేసుకు రాకూడదట. చాలా స్ట్రిక్టుగా ఉంటారట" అన్నాడు.

"ఫ్యాషన్లు వెర్రితలలేస్తే ఆడామగా గుర్తించలేకుండా పోతుంటే వాళ్లు మాత్రం ఏం చేస్తార్రా? పోన్లే కనీసం మీ కాలేజీ వాళ్లయినా ఇన్నాళ్లకి కళ్లు తెరిచారు" అన్నాడు కృష్ణమోహన్.

కాసేపటికి కిచెన్‌లో వంట చేస్తున్న వసంత దగ్గరకు వేగంగా వచ్చింది సౌమ్య.

కళ్లన్నీ ఎర్రబడ్డాయి.

పుస్తకాలు పక్కనపెట్టి తల్లిని పట్టుకుని ఏడ్చింది.

"ఏమిటే...ఏమైంది?" అంది కంగారుగా వసంత.

ముక్కు ఎగబీలుస్తూ "బస్సులో వస్తుంటే ఎవడో వెనుక నుంచి..." అని నడుం చూపించింది.

లేత చర్మం ఎర్రగా కందిపోయి వాత తేలింది.

"ఏమైందే?"

"వెనుక నుంచున్నతను బస్ దిగి వెళ్తూ నా నడుం మీద చెయ్యేసి బలంగా మెలి తిప్పాడు" అంది ఏడుస్తూ.

"మరిలాంటి నడుములు కన్పించే టాప్సు, జీన్స్ ప్యాంట్లు వేసుకుంటే ఇలాంటివే జరుగుతాయి. ఇంకా ఎక్కువగా జరుగుతాయి. మీ అంతట మీరే తెల్సుకుంటారని మేం మాట్లాడడంలేదు. బాగుంటాయి కదాని లక్షణంగా చుడిదార్లు కుట్టిస్తే మూలన పడేసావు. ఇప్పుడైనా అర్థమైందా? ఇష్టమొచ్చినట్లు డ్రెస్‌లు వేసుకుంటే ఏమవుతుందో? ఇకనైనా బయటకెళ్లేటప్పుడు ఎలా ఉండాలో ఆలోచించుకో" అని పెద్దగా పట్టించుకోనట్లు వంట చేయసాగింది.

★★★

వారం తరువాత-

రాజేష్ డ్రెస్ కోడ్ ప్రకారం కుట్టించిన ప్యాంటు, షర్టు ఇన్ చేసుకుని నీట్‌గా బ్లాక్ షూ వేసుకుని, సౌమ్య చుడిదార్లో వళ్లంతా దాచుకుని బుద్ధిగా కాలేజీలకి వెళ్తుంటే మౌనంగా ఆ మార్పును ఆస్వాదించారు కృష్ణమోహన్, వసంత.

★



## కేసు వేసిన మాళవిక!

మాళవికను 'కార్తిగె' అనే సినిమా నుంచి తొలగిస్తున్నట్టు నిర్మాత, దర్శకులు చెప్పడంతో దుమారం బయల్దేరింది. తమకిచ్చిన కాల్షీట్లను తమ షూటింగ్ కోసం వినియోగించనివ్వకుండా సినిమా నిర్మాణానికి ఆటంకం కలిగించిందనేది నిర్మాతల ఆరోపణ. సినిమా పూర్తి కావడంలో ఆలస్యం జరక్కూడదని మాళవికను తొలగించి మరో నటి ఎంపికలో బిజీగా వున్నారు నిర్మాతలు. దీంతో వాళ్లమీద కేసు వేస్తోందిట మాళవిక. తనతో నిర్మాత అసభ్యంగా ప్రవర్తించాడనేది ఆ కేసు సారాంశం.

